## ఎస్ఐ సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీ చేసిన మల్టీజోన్-1 ఐజీపీ రంగనాథ్

నిర్మల్ చైన్‌గేట్, జూన్13 : వాహన బీమా సొమ్ము క్లెయిమ్ దర్యాప్తు కేసులో యజమానికి లబ్ధి చేకూర్చేందుకు యత్నించిన అప్పటి నిర్మల్ రూరల్ ఎస్ఐ చంద్రమోహన్‌ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్-1 ఐజీపీ రంగనాథ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలిలా ఉన్నాయి. గత ఫిబ్రవరి 2వ తేదీన నిర్మల్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కారును ఢీకొట్టడంతో ద్విచక్రవాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. కారు బీమా గడువు ముగియడంతో బీమాను ఫిబ్రవరి 3న రెన్యూవల్ చేయించారు. అప్పటి ఎస్ఐ వాస్తవాలను దాచి లబ్ధిదారుడికి ప్రయోజనం చేకూరేలా, కారుకు బీమా వర్తించేలా ఫిబ్రవరి 6న కారు రోడ్డు ప్రమాదానికి గురైనట్టు కేసు నమోదు చేశారు. కాగా సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌లో గతంలో ఎస్ఐగా పనిచేసే సమయంలో కూడా పేకాట గృహాలను ప్రోత్సహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ ఎస్ఐ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో పోలీసుల ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నట్లుగా భావించారు. ఈ మేరకు నిర్మల్ ఎస్పీ ఇచ్చిన నివేదిక ఆధారంగా మల్టీజోన్-1 ఐజీపీ రంగనాథ్ నిర్మల్ రూరల్ ఎస్ఐ చంద్రమోహన్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆదివాసులను ఇబ్బంది పెట్టవద్దు

ఎదులాపురం, జూన్ 13 : పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసులను అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెట్టవద్దని కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి జీపీ పరిధి సిరికొండలో గురువారం పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులను అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని తెలుసుకుని అక్కడికి వెళ్లారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసుల భూముల్లో మొక్కలు నాటేందుకు జేసీబీతో తవ్వుతున్న గుంతలను ఆపాలని అధికారులకు సూచించారు. ఆదివాసులపై అధికారుల ప్రతాపమేమిటని మండిపడ్డారు. 15 ఏండ్లుగా పోడు భూములు చేసుకుంటున్నారని, ఇప్పుడు మొక్కలు నాటితే వారి బతుకులు ఏం కావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించడంతో జేసీబీని తిరిగి పంపించారు. అమె వెంట కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సెడ్మాకి ఆనంద్‌రావు, నాయకులు కోరెడ్డి కిషన్, సుధాకర్ గౌడ్, మల్లన్న, సోమన్న, గంగారం, బాపురావ్, జాకూ, కిషన్ తదితరులున్నారు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- నిర్మల్ ఎస్పీకి వినతి పత్రం అందించిన ప్రవీణ్


ఎస్పీ జానకీ షర్మిలకు వినతి పత్రం అందిస్తున్న అధ్యక్షుడు ప్రవీణ్

నిర్మల్ అర్బన్, జూన్ 13 : వికలాంగులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం స్నేహ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు ప్రవీణ్ నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిలకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగులపై దాడులు చేస్తూ మానసికంగా దెబ్బతీస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న డీబీసీడీవో కే రాజలింగు

## బీసీ వసతి గృహాల్లో చేరండి

- ఆదిలాబాద్ జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజలింగు

ఎదులాపురం, జూన్ 13 : విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో చేరాలని ఆదిలాబాద్ జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి కే రాజలింగు సూచించారు. జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని 14 బాలబాలికల బీసీ వసతి గృహాల్లో నాణ్యమైన విద్యతోపాటు, రుచికరమైన భోజనం, వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. యేటా సీట్లు కోసం పోటీ పెరుగుతున్నదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు https://bchostels.cgg.gov.in.ndex.do వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రిమెట్రిక్ వసతి గృహంలో 360 సీట్లు, పోస్టుమెట్రిక్ వసతి గృహంలో 408 సీట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. పదోతరగతిలో వెనుకబడిన విద్యార్థుల సబ్జెక్టుల కోసం ప్రత్యేకంగా ట్యూటర్‌ను నియమిస్తామన్నారు. గతేడాది పదోతరగతి, ఇంటర్‌లో చాలా మంది విద్యార్థులు మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించారని గుర్తుచేశారు. ఈ నెల 30వ తేదీలోగా ప్రస్తుతం చదువుతున్న బోనఫైడ్, ఆధార్ కార్డు, పాసైన తరగతి మార్కుల జాబితాతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ ఎం సంజు, వసతి గృహాల సంక్షేమ అధికారులు ఓంప్రసాద్, జే నర్సింహులు, సుజత, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సేవలు


మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

తాంసి, జూన్ 13 : రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రాజకీయాలకు అతీతంగా సహకార సంఘం అందిస్తున్న బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో గురువారం ఆయన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, బ్యాంక్ రుణాలపై చర్చించారు. రాజకీయాలకు అతీతంగా సహకార సంఘం సేవలందిస్తున్నదని తెలిపారు. విదేశాలకు చదువు కోసం వెళ్లే వారికి సైతం రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, అందుబాటులో ఉన్నాయని చెప్పారు. తాంసి మండలంలోని గిరిగామ, భీంపూర్ మండలంలోని కరంజి, అర్లి(టీ) గ్రామాల్లో గోదాముల నిర్మాణం ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, సీఈవో కేశవ్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, జూన్ 13 : ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో గురువారం హెచ్‌డీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు పూర్తిగా ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. అలాగే దవాఖానలో ప్రధానంగా సిటీ స్కాన్ ఏర్పాటు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవలను అందుబాటులోకి తీసుకరావడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, సీనియర్ నాయకులు సోలంకి భీంరావ్, బామ్ని రాజన్న, భైంసా ఎంపీపీ రజాక్, ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ జీవన్ రెడ్డి

ఎదులాపురం, జూన్ 13 : ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షీద్‌నగర్ కాలనీ సమీపంలో రోడ్డు పక్కన గురువారం గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ముఖం, ఒంటిపై గాయాలు ఉన్నాయని, ఎక్కడో చంపేసి ఇక్కడ పడేసినట్లు తెలుస్తున్నదని వివరించారు. మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించినట్లు చెప్పారు. మహిళకు సుమారు 30 ఏండ్లు ఉంటాయని, గులాబీ రంగు చీర ధరించి ఉన్నదని పేర్కొన్నారు. ఈ మేరకు టూ టౌన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో సంబంధికులు డీఎస్పీ 87126 59914, టూ టౌన్ సీఐ ఏ అశోక్ 87126 59920 నంబర్లను సంప్రదించాలని డీఎస్పీ తెలిపారు.

### దర్యాప్తు చేస్తున్న సీఐలు..

ఆదిలాబాద్ వన్, టూ టౌన్ సీఐలు కే సత్యనారాయణ, ఏ అశోక్ దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలంలో డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీ చేపట్టారు. సంఘటన జరిగిన ప్రాంతంలో వీధిదీపాలు లేకపోవడ గమనార్హం. ఆ ప్రాంతంలో అనుమానంగా ఉన్న ఓ ఆటోను గుర్తించినట్లు సమాచారం. సమీప పెట్రోల్ బంక్, జిన్నింగ్ మిల్ వద్ద సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. చెత్తాచెదారం ఏరుకునే మహిళ మృతదేహంగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షా ఫలితాలు విడుదల

- ఆదిలాబాద్ డీఈవో టీ ప్రణీత

ఎదులాపురం, జూన్ 13 : ఉమ్మడి జిల్లాలో ఓపెన్ స్కూల్ దూర విధానంలో పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షా ఫలితాలు గురువారం విడుదలైనట్లు ఆదిలాబాద్ డీఈవో టీ ప్రణీత ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫలితాలు www.telanganaopen school.org వెబ్‌సైట్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు. మార్కులు, మెమోలో ఏవైనా పొరపాట్లు ఉంటే సంబంధిత అధ్యాయన కేంద్రాల ప్రధానోపాధ్యాయులు, ఏఐ కో-ఆర్డినేటర్ల ద్వారా 15 రోజుల్లోగా తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం హైదరాబాద్‌కు దరాఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూలై 6 తర్వాత ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలు ఉన్నా సరిచేయబడవని తెలియజేశారు. పదోతరగతి రీ కౌంటింగ్ పేపర్‌కు రూ.350, ఇంటర్మీడియట్ పేపర్‌కు రూ.400, రీ వెరిఫికేషన్ పదోతరగతి, ఇంటర్మీడియట్ పేపర్‌కు రూ.1200 చొప్పన ఈ నెల18 నుంచి 27వ తేదీ వరకు మీ సేవ ద్వారా ఫీజు చెల్లించవచ్చునని వివరించారు.

కుంటాల, జూన్ 13 : ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదలైనట్లు దూరవిద్య ఇన్‌చార్జి అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ సగ్గం గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కుంటాల జడ్పీ పాఠశాల కేంద్రంలో చదువుతున్న టెన్త్ విద్యార్థుల్లో 31 మందికి 27 మంది ఉత్తీర్ణులయారని, అలాగే ఇంటర్‌లో 23 మందికి 14 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. టెన్త్‌లో 87 శాతం, ఇంటర్‌లో 61 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.

## డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లు

ఎదులాపురం, జూన్ 13 : పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పీ లక్ష్మీప్రసన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు స్పాట్ కౌన్సెలింగ్‌కు హాజరవావలని, అన్ని ధ్రువీకరణ పత్రాలు, ఫొటో, ఆధార్ కార్డు, రెండు జిరాక్స్ సెట్లు తీసుకొని రావాలని ఆయన సూచించారు.

## బక్రీద్ పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి

సారంగాపూర్, జూన్ 13 : రాబోవు బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం మైనార్టీ, హిందూవాహిని నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులను అనుమతి లేకుండా వాహనాల్లో తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మసీదుల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో బీజేపీ నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు


మాట్లాడుతున్న న్యాయమూర్తి దేవేంద్ర బాబు

భైంసా, జూన్ 13 : పట్టణంలోని భైంసా కోర్టు కాంప్లెక్స్ ప్రాంగణంలో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి దేవేంద్ర బాబు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ఈ న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో కోర్టు పర్యవేక్షణ అధికారి అమర్‌నాథ్, న్యాయవాదులు సాయినాథ్, భీంరావ్, రఘువీర్, మహాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ

భైంసా, జూన్ 13 : పట్టణంలోని మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద గల హనుమాన్ ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగిందని స్థానికులు తెలిపారు. ఆలయంలోని హుండీని పగలగొట్టి అందులో నగదు ఎత్తుకెళ్లారని పేర్కొన్నారు. కాగా, పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

ఉట్నూర్, జూన్ 12 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సీపతి లింగాగౌడ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీసీ కులగణన, బీసీలకు కనీస 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి బిల్లు అమోదింపజేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు.

## ఒకరి ఆత్మహత్య

భైంసా, జూన్ 13 : భైంసా పట్టణంలోని నేతాజీనగర్‌కు చెందిన పీ మహేశ్ (35) గురువారం ఆత్మహత్య చేసుకున్నాడని సీఐ రాజారెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మహేశ్ ఎనిమిదేండ్ల కింద వివాహామైంది. సంతానం కలుగలేదు. ఈ క్రమంలో మనస్తాపం చెంది, బుధవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన వారి ఇండ్లలో వెతికారు. అయినా ఆచూకీ దొరకలేదు. గురువారం ఉదయం స్థానిక బైల్ బజార్ సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని కనిపించడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ రాజారెడ్డి తెలిపారు.

## ఆవిర్భావ ఉత్సవాలకు ఆహ్వానం

ఎదులాపురం, జూన్ 13 : తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ, సేవా ఫౌండేషన్, సత్య సంగీత ఇంటర్నేషనల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలకు సంగెం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది సంగెం సుధీర్‌కుమార్‌కు ఆహ్వానం అందింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలకు ఎన్నో అత్యున్నత అవార్డులు సొంతమైన సంగతి తెలిసిందే. ఈ నెల 15న హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో గల త్యాగరాయ గాన సభలో ఆయనకు ముఖ్యఅతిథిగా పాల్గొనే అరుదైన అవకాశం లభించింది.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**
I, GHAZI TAHERUDDIN QAISER (Old Name) S/o. GHAZI ISLAMUDDIN R/o.H.No.1-4-14/B/1, Masood Nagar, Adilabad. is here by declare that, Hence forthbe known as "GAZI TAHERUDDIN" (New name) as per all related documents, holding Passport No.U392575 Dt.10-07-1995 to 09-07-2005 issued at Hyderabad Hence Declared.

**CERTIFICATES LOST**
I, am GUDALA SAI SUMANTH S/o. SRINIVAS R/o.H.No.1-35, Vengwapet Village, Mdl. & Dist. Nirmal, Telangana. My Certificates have been theft from RS Reddy Boys Hostel, Ayodhya nagar, Mehdipatnam, Hyderabad on 18-03-2024, If any could find them please contact to the below number.
Cell: 8309257577

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

- నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 13 : జిల్లాలోని ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూములను ఆక్రమిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోవాలి

తానూర్, జూన్, 13 : మండలంలోని ఎల్వత్, వాడోన గ్రామాల్లో ప్రభుత్వం పేదలకు కేటాయించిన అసైన్డ్ భూముల్లో కొనసాగుతున్న అక్రమ మైనింగ్‌ను తక్షణమే ఆపాలని, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ లింగమూర్తికి వినతి పత్రం అందజేశారు. ఎల్వత్, వాడోన గ్రామాల్లోని సర్వే నంబర్ 177లోని వంద ఎకరాలను ప్రభుత్వం పేదలకు అందించిందని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన మాఫియా రాత్రి 12 గంటల తర్వాత ఈ అసైన్డ్ భూముల నుంచి మొరాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్నారని ఆరోపించారు. అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆర్ శివదాస్, ఎస్కే ఇస్మాయిల్, రాందాస్, కే విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

## సోన్ మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారిగా వసంత్‌రావు

సోన్, జూన్ 13 : సోన్ మండల వ్యవసాయశాఖ అధికారిగా వసంత్‌రావు అదనపు బాధ్యతలను గురువారం స్వీకరించారు. ఆయనకు మండల విస్తీర్ణాధికారులు పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పాల్గొన్నారు.

## ఎల్‌వోసీ అందజేత

పెంబి, జూన్ 13 : మందపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పర్స లక్ష్మి చికిత్స కోసం ఎల్‌వోసీని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సల్లా స్వప్నిల్ రెడ్డితో పాటు పలువురు నాయకులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులాల శంకర్, మల్లపల్లి స్వామీ, భీమన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఎరువులు

కుభీర్, జూన్ 13 : మండల కేంద్రంలోని సహకార సంఘంలో యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ కార్యదర్శి ఎగ్గం క్రాంతికుమార్ తెలిపారు. మండల రైతులు ఆధార్, పట్టాపాస్ పుస్తకం జిరాక్స్‌తో వచ్చి, ఎరువులు పొందాలని సూచించారు. గురువారం రెండు లారీల్లో 900 బస్తాల గోదావరి యూరియా వచ్చిందని, డీఏపీ ఇంకా రానుందని తెలిపారు.

## ఎంపీని కలిసిన నాయకులు

బోథ్, జూన్ 13 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపీ గొడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను గురువారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు జక్కుల వెంకటేశ్, చిటికెషి వెంకటేశ్, నల్ల గంగయ్య, సగ్గం నరసింహ దాస్, పూండ్రు రాకేశ్ రెడ్డి, సాయి రోహిత్, శైలేందర్ పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

నిర్మల్ అర్బన్, జూన్ 13 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫినగర్ కాలనీలో ఈ నెల 22, 23, 24 తేదీల్లో నిర్వహించే ఉర్సు-షరీఫ్ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అన్ని సామాజిక వర్గాల భక్తులు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్ దీపాలు, శానిటేషన్ వంటి చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరిభువన్, కౌన్సిలర్ మతిన్, ముజాయిద్, సయ్యద్ జలీల్, తదితరులున్నారు.

## పనులు త్వరగా పూర్తిచేయాలి


కేజీబీవీలో పనులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి మనోహర్‌రావు

కుభీర్, జూన్ 13 : అమ్మ ఆదర్శ పాఠశాల కింద పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతులను త్వరగా పూర్తిచేయాలని కుభీర్ మండల ప్రత్యేకాధికారి మనోహర్‌రావు సూచించారు. కుభీర్‌లోని కేజీబీవీని గురువారం ఎంఈవో చంద్రకాంత్‌తో కలిసి పనులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన కేజీబీవీ అధ్యాపకులతో పాటు, ఎస్‌వో సీ వాణిని ఆయన అభినందించారు. ఏపీఎం రమేశ్, పాఠశాల చైర్మన్ వైశాలి, కనకయ్య, సీఏవోలు సుజాత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల ఆడిట్ పూర్తి


ఆడిట్‌లో పాల్గొన్న వీవోఏలు

జైనథ్, జూన్ 13 : జైనథ్ ఐకేపీ కార్యాలయంలో గురువారం మండలంలోని 42 గ్రామ సంఘాల 2023-24 ఆర్థిక లావాదేవీల సంబంధిత ఆడిట్‌ను చార్టెడ్ అకౌంటెంట్ల ద్వారా నిర్వహించారు. గ్రామ సంఘం పరిధిలో ఏడాది పాటు ఆర్థిక లావాదేవీలు క్యాష్ బుక్‌లు, జనరల్ లెడ్జర్లు, జమ, ఖర్చులు, ఇతర ఆర్థిక లావాదేవీలపై ఆడిట్ చేశారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్లతోపాటు, సీసీలు నాందేవ్, టీ శ్రీనివాస్ రెడ్డి, ఎల్టీ వెంకట్ రెడ్డి, గంగారాం, లక్ష్మి, అకౌంటెంట్ లక్ష్మి, వీవోఏలు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ఏర్పాటు

బాసర, జూన్ 13 : బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో గల పురాతన ఏకముఖి దత్తాత్రేయ ఆలయంలో భక్తులకు తాగునీటి కోసం గురువారం రూ. 50 వేల విలువగల ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకు సహకరించిన నర్సూరి హనుమంతరావు-కళావతి, నర్సూరి నరేశ్-సృజిత దంపతులను ఆలయ అధికారులు శాలువాలతో సత్కరించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు.


దాతలను సన్మానిస్తున్న ఆలయ అధికారులు

## 50 శాతం రాయితీ ఇవ్వాలి


డీఈవో ప్రణీతకు వినతిప్రతం అందజేస్తున్న జేఏసీ ప్రతినిధులు

ఎదులాపురం, జూన్ 13 : ప్రైవేట్ పాఠశాలల్లో చదివే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని జర్నలిస్టు జేఏసీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు గురువారం డీఈవో ప్రణీతకు వినతిపత్రం అందజేశారు. డీఈవో సానుకూలంగా స్పందించి, ప్రైవేటు విద్యా సంస్థలకు తగిన ఆదేశాలు ఇస్తామని భరోసా కల్పించారు. కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్ నూకల దేవేందర్ యాదవ్, కో-కన్వీనర్ బీర్వావర్ వెంకటేశ్, సభ్యులు సురేశ్, దేవిదాస్, సుధాకార్, రాము, అశోక్ ఉన్నారు.

## పారిశుధ్యం లోపించకుండా చర్యలు


మాట్లాడుతున్న ఎంపీడీవో రవీంద్రనాథ్

జైనథ్, జూన్ 13 : వర్షాకాల నేపథ్యంలో జైనథ్ మండలంలోని 42 గ్రామపంచాయతీల పరిధి గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ అన్నారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో గురువారం కార్యదర్శులు, మిషన్ భగీరథ సిబ్బంది పలు అంశాలపై సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో రోగాలు ప్రబలకుండా, మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడంతోపాటు, మంచినీటి ట్యాంకులు, బావులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఈవో సోమ దిలీప్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఇంద్రశేఖర్, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కరంజి(టీ) వెల్‌నెస్ సెంటర్‌లో వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

భీంపూర్, జూన్13 : భీంపూర్ పీహెచ్‌సీ సిబ్బంది గురువారం కరంజి(టీ) వెల్‌నెస్ సెంటర్‌లో బాలింతలు, పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని హెచ్ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్ సూచించారు. వర్షాకాల వ్యాధులు-జాగ్రత్తలను వివరించారు. ఈ శిబిరంలో సూపర్‌వైజర్ గంగాధర్, సిబ్బంది సాహితి, సుజాత, గోదావరి, ఆశాకార్యకర్తలు రోజా, రేఖ, గాంధారి, జయమాల, విమల, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## మసీదు భూములకు వేలం

బాసర, జూన్ 13 : బాసర మండల కేంద్రంలోని మసీదుకు సంబంధించిన భూమిని గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వేలం నిర్వహించారు. 137 ఎకరాల 20 గుంటల భూమికి వేలం నిర్వహించగా, రూ.10.9 వేలు వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్ మునీర్, జిల్లా వాక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహ్మద్‌గిరి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అభినవ్, జూనియర్ అసిస్టెంట్ అశ్వన్ అహ్మద్, సాయన్న, విఠల్ తదితరులు పాల్గొన్నారు.


వేలం నిర్వహిస్తున్న అధికారులు